నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
## చిత్తూరు | తిరుపతి
శనివారం | 1మార్చి 2025 | పేజీలు 11

## నయనోత్సవం సర్వేశ్వరుని నంది సేవోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని కళ్యాణోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం స్వామివారి నంది సేవ నానోత్సవంగా సాగింది.అధికార నంధీశ్వరునిపై స్వామి వారు కామదేను



వాహనం పై అమ్మవారు అధిష్టించి భక్తులను తరింపచేశారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్బంగా స్కంధ రాత్రిని పురస్కరించుకొని స్వామి ఉత్సవర్లకు ద్రవిడ సంస్కృతిని అనుసరించి అలంకరణ చేశారు.పంచె కట్టు, స్వర్ణ కిరీటం, స్వర్ణ భుజకీర్తులు స్వామికి దరింపచేశారు. వివిధ స్వర్ణాభరణాలను అమ్మవారికి అలంకరించారు. వేదపండితులు కర్పూర నీరాజనాలనంతరం సిద్ధంచేసిన నంది, కామధేను వాహనాలపై స్వామి అమ్మవార్లను అధిష్టింప చేశారు. మంగళ వాయిద్యాలు, బ్యాండ్ మేళాలతో కోలాటాలు, శివసంకీర్తనలు నడుమ స్వామి అమ్మవార్ల వాహన సేవ అధ్యంతం వైభవంగా జరిగింది. స్వామివారి వెంట వినాయక స్వామి, కుమారస్వామి, భక్త కన్నప్ప, చండికేశ్వరులు అనుసరించారు. కార్యక్రమంలో ఈఓ బాపిరెడ్డి, ఏ ఈఓ కృష్ణరెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరునికి టీటీడీ పట్టు వస్త్రాలు

### టీటీడీ ఈఓ శ్యామలరావు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి జరగనున్న ఆది దంపతులు కల్యాణానికి టిటిడి దేవస్థానం తరపున టీటీడీ ఈవో జే.శ్యామలరావు దంపతులు సమేతంగా శ్రీకాళహస్తీశ్వరుణికి పట్టు వస్త్రాలు సమర్పించారు. టీటీడీ ఈఓ జే.శ్యామలరావు. అధికారులు వేదపండితులు మేళతాళాలు మంగళవాయిద్యాలు శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అలంకార మండపంలో పట్టువస్త్రాలను ఆలయ ఈఓ బాపిరెడ్డికి అందజేశారు. ఈపట్టు వస్త్రాలను ఈఓ బాపిరెడ్డి వేదపండితులకు అందజేశారు. వేద పండితులు ఈ పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్లకు అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ జే.శ్యామలరావుకు శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం శ్రీకాళహస్తి ఆలయ అధికారులు టీటీడీ

మిగతా 2లో



### రెవెన్యూ, రీ సర్వే త్వరితగతిన

## నాణ్యతగా పరిష్కరించాలి

**రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్ తదితర అర్జీల భూ సంబంధిత అంశాలను ప్రాధాన్యతగా నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో రీ సర్వే రెవెన్యూ భూ సంబంధిత అంశాలు ప్రజలతో ముడిపడి ఉంటాయని, వాటిని సకాలంలో పరిష్కరిస్తే చాలా వివాదాలు ఉండవని, పీజీఆర్ఎస్ తదితర గ్రీవెన్స్‌ల ద్వారా, రెవెన్యూ సదస్సుల్లో అందిన పలు భూ సంబంధిత మ్యూటేశన్, సర్వే, పాస్ పుస్తకం, సర్వే నంబర్ సబ్ డివిజన్ తదితర అంశాలపై వచ్చినఅర్జీలనుఅత్యంత ప్రాధాన్యతగా చేపట్టి సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఎకి వెళ్లకుండా పరిష్కరించాలని, సదరు అంశాన్ని ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, మరింత బాధ్యతగా అధికారులు పని చేయాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ జెసి శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుతో కలిసి జిల్లాలోని అందరు ఆర్డీఓలు, తహశీల్దార్లు, సర్వేయర్లతో రీ సర్వే, భూ సంబందిత రెవెన్యూ అంశాలపై రెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూతింగ్ లో తక్కువ పురోగతి ఉందని, రీ సర్వే ప్రక్రియ జాగ్రత్తగా చేపట్టాలని, ఎఫ్పీఓఎల్ఆర్, గ్రౌండ్ ట్రూతింగ్ సకాలంలో చేయాలని అలా అని ఆత్రంగా తప్పులు చేయరాదని, రీసర్వే నాణ్యతగా ఉండాలని, తగినన్ని రోవర్లు వినియోగించాలని సూచించారు. పలువురు అధికారులతో క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కారానికి

మిగతా 2లో



## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహకరించండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అందరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శుక్రవారం తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, దుకాణాల యజమానులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజా జీవనానికి హాని

మిగతా 2లో



## జీడి నెల్లూరుపై సీఎం వరాలు జల్లు కురిపించేనా

- ముఖ్యమంత్రి హెూదాలో జీడీ నెల్లూరుకు చంద్రబాబు రాక
- పరిశ్రమల ఏర్పాటు పైనే యువత ఆసక్తి
- జీడి నెల్లూరుకు కార్పొరేట్ వైద్యశాల మంజూరు పై ఆశలు
- పటిష్ట ఏర్పాట్లుమధ్య నేడు సీఎం రాక

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని గంగాధర నెల్లూరు మండలంలోని పింఛన్ల కార్యక్రమంతో పాటు రామానాయుడుపల్లి సభా వేదికకు శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు చేపట్టి సుమారు 8 నెలల కాలంలో గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ విఎం.థామస్ అభ్యర్థన మేరకు మొట్టమొదటిగా జీడీ నెల్లూరుకు రప్పించడంలో స్థానిక శాసనసభ్యులు కృతకృతులయ్యారు. 2024 ఫిబ్రవరి 6న గంగాధర్ నెల్లూరు నియోజక



వర్గంలోని గంగాధర నెల్లూరు మండలం రామానాయుడుపల్లి సమీపంలో రా కదలిరా బహిరంగ సమావేశాన్ని నారా చంద్రబాబు నాయుడు నిర్వహించారు. బహిరంగ సమావేశంలో అప్పటి వైసిపి ప్రభుత్వంపై

మిగతా 5లో



## నేటి నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

**పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు**

**ప్రతి కాలేజీలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు**

**తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నుండి 20వరకు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్ వారు వారి పరిధిలో గల ఇంటర్మీడియట్ కాలేజీలను శుక్రవారం సందర్శించినారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడతాయని ఇంటర్మీడియట్ కాలేజీలను సందర్శించారు స్థానిక పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ అఫిసర్లు, ప్రతి కాలేజీ వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమైందని ప్రతి కాలేజీలో కూడా సీ.సీ కెమెరాలను ఏర్పాటు

మిగతా 2లో

## శ్రీకాళహస్తీశ్వరునికి టీటీడీ పట్టు వస్త్రాలు

(మొదటిపేజీ తరువాయి)

ఈఓకు మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద, వేద పండితులచే ఆశీర్వాదం ఇప్పించి, స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో జే.శ్యామలరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి పట్టు వస్త్రాలను అందజేయడం ఆనవాయితీగా వస్తుందని తను శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అందజేయడం తమ పూర్వజన్మ సుకృతంమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి. డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి. లోకేష్ హరి యాదవ్, సుదర్శన్. దుర్గాప్రసాద్. బాలాజీ. వినయ్. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

చేశారని ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడతాయని జిల్లా వ్యాప్తంగా 86 సెంటర్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడతాయని పరీక్షా కేంద్రాల వద్ద ప్రతి రూమ్ దగ్గర తాగడానికి నీళ్లు ఏర్పాటు చేయాలని కాలేజీ యాజమాన్యంకు సూచించ డమైనది. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించరాదని సూచించమైందని పరీక్ష జరుగు సమయంలో పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్ ఫోన్ షాప్‌లు, ఎలక్ట్రానిక్స్ సంబంధపడిన షాప్స్ మొదలుగునవి మూసి వేయాలని షాపు యాజమాన్యంకు తెలియజేయదమైనదని కాలేజీ సెంటర్ వద్ద విధులు నిర్వహించిన సిబ్బంది ఎలాంటి అలసత్వం లోను కాకుండా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎగ్జామినేషన్ సెంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పరీక్ష పూర్తి అయిన అనంతరం ఆన్సర్ సీట్స్‌కు ఎస్కార్ట్‌గా వెళ్లి పోస్ట్ ఆఫీస్ వద్ద అప్పగించాలని ఎస్పీ ఆదేశించారు.



## ఎస్. కె.ఆర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్.కే.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్గీయ సి.వి.రామన్ శాస్త్ర రంగానికి చేసిన కృషిని స్మరించుకుంటూ జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర ప్రయోగాల పట్ల ఆసక్తి కలిగి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. శాస్త్ర పరిజ్ఞానం మానవ సమాజానికి వరం అని, విద్యార్థినీ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో కృషి చేసిన మహనీయులను స్మరించుకుంటూ నేటి సమాజానికి అవసరమైన కొత్త ప్రయోగాల వైపు దృష్టి సారించాలని, సైన్స్ వైపు, వైజ్ఞానిక విజయాలపై అవగాహన పెంపొందించుకోవడం, మరింత వస్తు సేవల నాణ్యత కొరకై శాస్త్ర పరిశోధనలు అవసరమని ఆ దిశగా విద్య పురోగతి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీధర్ శర్మ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ , దాని ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్. ఝాన్సీ వాణి, కృపా కరుణ వాణి, డాక్టర్. సురేంద్ర, లక్ష్మీ, మైమూన్, డాక్టర్ విజయ మహేష్, కిరణ్మయి, డాక్టర్. పీరకుమార్, రవిరాజు, లక్ష్మీ హిమబిందు పాల్గొన్నారు.



## మహాసభలను విజయవంతం చేయండి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో మార్చి 4, 5 తేదీల్లో నిర్వహించే వీధి వ్యాపారుల సంఘం తిరుపతి జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ కోరారు. గూడూరులో వారు మహాసభల ప్రచార కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, సిపిఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ వ్యాపారుల సంఘం పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## రెవెన్యూ రీ సర్వే త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటున్న చర్యలు, వారి సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే జరిపే భూమి, తేదీ సమయం సంబంధిత భూ యజమానులకు, రైతులకు, పట్టాదారుకు, ఎంజాయర్స్, ఇంట్రెస్టెడ్ పార్టీ వారికి నోటీసు ద్వారా తెలిపి, పారదర్శకంగా వారి సమక్షంలో జరిగేలా చూడాలని సూచించారు. గ్రౌండ్ ట్రూతింగ్ అయ్యాక సంబంధిత అధికారులు సర్వేయర్, సచివాలయం వీఆర్వోలతో కలిసి వెక్టరైజేషన్ పూర్తి చేయాలని వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొర్రిలేషన్ ప్రక్రియ ఎల్పీఎం జనరేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలి అని సూచించారు. గతంలో రీ సర్వే స్టోన్లు పాతిన వాటిపై రాతలు చెరిపే ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు.



గ్రామసభలలో రెవెన్యూ సదస్సుల్లోని రీ సర్వే పెండింగ్ అంశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన ప్రణాళికా బద్ధంగా పరిష్కరించాలని, టైం లైన్ ఏర్పాటు చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్ లైన్ రిపోర్ట్, ఆన్లైన్ సబ్ డివిజన్ బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్లకుండా పరిష్కరించాలని సూచించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ సదస్సులను నిర్వహించడం అనేది రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే సదుద్దేశ్యంతో చేపట్టడం జరిగిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ హక్కు పత్రం, మ్యూటేషన్, 22ఎ నిషేధిత భూములు, సర్వే నంబర్ సబ్ డివిజన్, తదితర భూ సంబంధిత పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్ కార్యాలయాల నుండి ఫైళ్ళను – ఆఫీస్ నందు పంపేలా కార్యాలయాలు సిద్ధం కావాలని తెలిపారు. కోర్టు కేసుల్లో సకాలంలో స్పందించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. చాలా కాలం నుండి పెండింగ్ ఉన్న పలు భూ సంబంధ అంశాలకి పరిష్కారం చూపడం జరిగిందనీ, భూసేకరణ పనులు వేగవంతం అయ్యాయని, మరింత బాగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ సదస్సు ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఎస్డీసీలు దేవేందర్ రెడ్డి రోజ్ మాండ్, జిల్లా సర్వే అధికారి అరుణ్ కుమార్ తాసిల్దార్‌లు, సర్వేయర్లు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించేందుకు నగరంలోని ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరంలో ర్యాలీలు నిర్వహిస్తామని,



ప్రచారం కల్పించనున్నమని తెలిపారు. అలాగే అన్ని దుకాణాల వారు ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా గుడ్డ బ్యాగుల ఇవ్వడం, పేపర్ కవర్లు వాడడం, మాంసాహార దుకాణాల వారు టిఫిన్ బాక్సులు వినియోగించడం వంటివి చేయడం వలన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగానికి కృషి చేసినా తిరుపతి చుట్టుపక్కల నుండి ఎక్కువగా వస్తున్నాయని పలువురు తెలిపారన్నారు. కలెక్టర్ తో చర్చించి తిరుపతి చుట్టుపక్కల కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీఈలు రాజు, మహేష్, మధు, రమణ, లలిత, రెవెన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సెక్టోరల్ ఆఫీసర్లు ఉన్నారు.

## మాదనపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

### మద్యం వల్ల జీవితాలు సర్వనాశనం అవుతాయి తహసీల్దార్ శివయ్య

**శాంతిపురం మేజర్‌న్యూస్:** పౌర హక్కుల దినోత్సవాన్ని ముగించుకొని గత 15 రోజుల క్రితం శాంతిపురం మండలం మాదనపల్లి దళిత వాడలో మహిళ మంగమ్మను మద్యం మత్తులో హత్య చేసిన ఉదంతం అందరికీ తెలిసిందే ఈ విషయంగా ఈరోజు శాంతిపురం మండల తాసిల్దార్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం మాదనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మద్యం మత్తులో జరిగిన అనర్ధం వల్ల ముగ్గురు పసిపిల్లలు తల్లితండ్రులు లేని అనాధలు అయ్యారని మిగిలిన వారి జీవితాలు కూడా అలా కాకూడదని గ్రామాల్లో మద్యం షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ శివయ్య హెచ్చరించారు. అలాగే దళిత నేతలు దేవరాజు మాదిగ, బాల చంద్ర బాబు పాల్గొని ప్రసంగిస్తూ అసలు సంబంధిత శాఖ అధికారులు చాలా మంది పాల్గొనలేదని మరొక రోజు ఈ సమావేశాన్ని అందరూ స్థాయి అధికారులతో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి నియోజకవర్గం అసలు బెల్ట్ షాపుల వల్ల అతను మద్యం సేవించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని ఇంతవరకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఒక బెల్ట్ షాప్ మీద కూడా చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తూ. కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ కడ వారు కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని, ట్రస్టు ద్వారా ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి ఆ కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని మరి ముఖ్యంగా మిషన్ వాత్సల్య కేంద్ర ప్రభుత్వం పథకం కింద ఇద్దరు ఆడబిడ్డలకు పథకం వర్తింపజేయాలని అలాగే పిల్లలు చదువుకున్నప్పుడు హాస్టల్లో సెలవులు వచ్చినప్పుడు వారిని ప్రభుత్వ హోమ్ లో పలు రకాల సమస్యలు గురించి ప్రశ్నించడం జరిగింది. అలాగే తక్షణమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు, చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు ఆ బిడ్డలను పరామర్శిస్తూ ఆ కుటుంబానికి అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల మండల తాసిల్దార్ శివయ్య, ఈ ఓ ఆర్ డి రవి నాయక్, మహిళా అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, మహిళ పోలీసు వారు స్థానిక దళితులు నారాయణస్వామి, మునిరాజు, దళితులు పాల్గొన్నారు.



## గూండ్లు గ్రామంలో సివిల్ రైట్స్ డే



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గూండ్లు గిరిజన గ్రామంలోని శుక్రవారం వాకాడు తాసిల్దార్ రామయ్య ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కులు గురించి తెలుసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, పోలీస్ కానిస్టేబుల్ మనోహర్ వివిధ శాఖ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులందరూ సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండి చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ మహేంద్ర రావు తెలియజేశారు. రెండవ పట్టణంలోని వి.ఎస్.ఆర్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గూడూర్ రెండో పట్టణంలోని వి.ఎస్.ఆర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ మహేందర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండి చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని, సైన్స్ అనేది భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాలకృష్ణ రాజు, కరస్పాండెంట్ అన్నపూర్ణ, శాంతి ప్రియ, అరవింద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రేస్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, చింతవరం గ్రామంలోని రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో "జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటుచేసిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లను ముఖ్య అతిథులు,విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు. సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో సైన్స్ అనేది చాలా ముఖ్యమని,విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించాలని, విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సహిస్తున్న రేస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులైన జిందాల్ పవర్ ప్లాంట్ సపోర్టింగ్ ప్లాండ్ హెడ్ సుల్తాన్ అహ్మద్ మన్సూరి, చింతవరం హెడ్మాస్టర్ శివసుబ్రహ్మణ్యం, ఆయుర్వేదిక్ డాక్టర్ శేఖర్ చేతుల మీదగా మెమొంటోలు, మెడల్స్‌ను అందజేశారు. కరస్పాండెంట్ ఎల్లసిరి బాలచెన్నయ్య, చైర్మన్ గుమ్మడి వెంకట సుబ్బయ్యల చేతుల మీదుగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతికార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో గుమ్మడి యమునమ్మ, శ్రీనివాసులు, ప్రభాకర్, కోటయ్య, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**కోట, మేజర్‌న్యూస్:** చదువులో అత్యున్నత ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తున్న 25 మంది విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందించారు. కోట పట్టణంలోని అల్లారెడ్డి వెంకట కృష్ణారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 25వ ఉత్తమ విద్యా ర్థుల అభినందన ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నెల్లూరు సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా ప్రోత్సాహ బహుమతులు విద్యార్థులు అందుకున్నారు. నెల్లూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యలో ప్రతిభ చాటుతున్న పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సుబ్రమణ్యం కోరారు. ఈ కార్యక్రమం ద్వారా 60 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట, వంజివాక జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల, ప్రధానోపాధ్యాయులు ఉదయ్‌భాస్కర్, నాగయ్య, ఆవుల సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, డ్రాయింగ్ ఉపాధ్యాయులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ షేక్ హాజీర పాల్గొన్నారు.




## పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు

**నగరి మేజర్‌న్యూస్:** నగరి మండలం మాంగాడు దళితవాడ దగ్గర పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1400 రూపాయలను సీజ్ చేయడమైనది వారిని నగరి కోర్టు నందు ప్రవేశపెట్టగా ఇన్చార్జి మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి 300 చొప్పున జరిమానా విధించి పంపడమైనది.




## ఘనంగా సైన్స్ ఫెయిర్ ఉత్సవాలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** స్థానిక బేరి వీధి ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు జాతీయ విజ్ఞాన దినోత్సవం నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సైన్స్ ఉపాధ్యాయుడు అయినా షేక్ ఖాదర్ భాషా ఆధ్వర్యంలో విద్యార్థులు 50కి పైగా సైన్స్ వర్కింగ్ మోడల్స్ను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ విస్డం తిరుపతి ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం విచ్చేశారు. చిన్న వయసు నుంచే సైన్స్ పట్ల పిల్లలకి ఇలాంటి కార్యక్రమాలు వాళ్లలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి, రాబోయే కాలాలకు అనుకూలంగా కొత్త ఇన్వెన్షన్స్ చేయడానికి అవకాశం ఉంటుంది విద్యార్థులని ప్రోత్సహించడానికి ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని తెలియజేశారు.విద్యార్థులకు అందరికీ ఇంపాక్ట్ విస్డం క్లబ్ తిరుపతి, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ తరపు నుండి నుండి మొదటి, రెండు, మూడు బహుమతులని అందించడం జరిగింది. పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్, మొమెంటులను ఉపాధ్యాయులు మురళి అందించడం జరిగింది అలాగే ఇంపాక్ట్ విస్డం క్లబ్ వారు మొదటి రెండు, మూడవ బహుమతులను స్పాన్సర్ చేయడం జరిగింది. ఇంపాక్ట్ సభ్యులు చెంచయ్య, వెంకట్రావు హాజరయ్యారు. అతిథులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉపన్యసించారు. సైన్స్ వల్లనే నాగరికత అభివృద్ధి చెందిందని మానవుడు అభివృద్ధి చెందుతున్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పార్వతి, జ్యోతి, నాగరత్నమ్మ, నిర్మల, జి శ్యామల, మురళి పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజానికి దిక్సూచిలా ఎదగాలి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** విద్యార్థులు సమాజానికి దిక్సూచిలా ఎదగాలని, పరిశోధన ఫలాలు సామన్యాలకు చేరేలా ప్రావీణ్యం సంపాదించాలని టియంఆర్ విద్యాసంస్థల అధినేత మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. చిట్టమూరు మండలం కొత్తగుంటలోని తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుంచి పదవ తరగతి విద్యార్థులు సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలు ప్రదర్శించారు. ఇందులో షార్ రాకెట్ నమూనాలు,లైఫ్ ప్రాసెసింగ్, స్వచ్ఛ భారత్, గ్లోబల్ వార్మింగ్,ఐఆర్ సెన్సార్ సెక్యూరిటీ అలారం, గణితం, జాన పద కళలు,రామాయణ, భారత భాగాలకు చెందిన 40 నమూనాల ప్రదర్శనను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యాసంస్థల వ్యవస్థాపకులు తంబిరెడ్డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడిందని, శాస్త్రవేత్తల సేవలను గూర్చి వివరించి, కొనియాడారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ వేడుకలు జరుపుకుంటామన్న ఆయన ప్రయోగాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు సైన్స్ దినోత్సవం దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు ఆయా ప్రాజెక్టు రూపకల్పనలో మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.విద్యార్థులు చేసిన సైన్స్ నమూనా ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అంతకు ముందు కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మితో కలిసి మనోహర్ రెడ్డి సివి రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి,నివాళులర్పించి, నమూనా స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రహంతుల్లా, మేనేజర్ ఆశాశ్రీనివాసులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రసాద్, రూబేష్, నారాయణమూర్తి పాల్గొన్నారు.



## సంక్షేమ కార్యక్రమాల దిశగా బడ్జెట్ కేటాయింపులు : చిట్టిబాబు

**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఇచ్చిన మేనిఫెస్టో అమలు చేసే దిశగా.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు చేసిందని, రాష్ట్ర ప్రజల అభివృద్ధిని కోరే ప్రభుత్వం కాబట్టే.. రాష్ట్ర బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు చిట్టి బాబు కొల్లా చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిలో అత్యంత కీలకమైన అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ సహాయంతో నేడు కూటమి ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి రూ.6వేల కోట్లు, పోలవరం నిర్మాణానికి రూ.6,705 కోట్లు కేటాయించిందన్నారు. రాష్ట్రానికి మంచి జరిగేలా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడుతూ, ఎన్నికల హామీలకు అవసరమైన నిధులను కేటాయించడం శుభ పరిణామమన్నారు. తల్లికి వందనముకు రూ.9,407 కోట్లు కేటాయించడం, అన్నదాత సుఖీభవ రూ.6,300కోట్లు కేటాయించారన్నారు. వీటితో పాటు సాగునీటి ప్రాజెక్టులకు, వ్యవసాయ రంగానికి, విద్యా, వైద్య, శాఖలకు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సమచిత స్థాయిలో కేటాయింపులు జరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, గృహ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయడంతో పాటు, గృహ నిర్మాణాలు కూడా త్వరితంగా పూర్తి చేయడానికి నిధుల కేటాయింపు లక్ష్యాలను బడ్జెట్లో తెలియజేశారు. ఓవరాల్‌గా చూసినట్లయితే ఈ బడ్జెట్ సంక్షేమ, ప్రజారంజక, డబుల్ ఇంజన్ సర్కార్ బడ్జెట్ అని చెప్పవచ్చు.



## మంగళం ట్రెండ్స్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శుక్రవారం స్థానిక మంగళం పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(మంగళం (ట్రెండ్స్) నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఇందులో విద్యార్థులు అన్ని విభాగాల నుండి ప్రదర్శించిన 101 వైజ్ఞానిక ప్రదర్శనలు చూపరులను ఆకర్షించాయి. ఆలోచింపచేసాయి. వీటిలో ఎలక్ట్రోప్లేటింగ్ ప్రయోగం మొదటి బహుమతి గెలుచుకుంది.న్యాయ నిర్ణేతలుగా హై స్కూల్ ప్లస్ ఉపాధ్యాయులు వ్యవహరించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు తమ పరిశీలనా శక్తితో నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు.సైన్సు ఉపాధ్యాయులు మాట్లాడుతూ నోబుల్ బహుమతి కున్న విశిష్టతను, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క అనువర్తనాలను, చరిత్రలో శాస్త్రవేత్తలు చేసిన త్యాగాలను,భారతదేశ అభివృద్ధిలో సైన్స్ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు చక్కగా వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పిల్లలు సైన్సు గురించి ఇచ్చిన స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. సైన్సు ఉపాధ్యాయులు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో దుర్గాబాయి,సైన్స్ ఉపాధ్యాయులు రామినాయుడు, రాఘవేంద్రరావు,జయశ్రీ,వెంకట సులోచన, విజయలక్ష్మి, వెంకటరమణ, శైలజ, చాముండేశ్వరి, సుబ్రమణ్యం రెడ్డి, శారద వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణ, సాంబశివరావు, తదితర ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అలాగే పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రాక

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక రోజు చిత్తూరు జిల్లా పర్యటన లో భాగంగా మార్చి 01న జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జి.డి.నెల్లూరు మండలంలో మార్చి 01న ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారుల ఇంటి వద్దే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి మార్చి 01న శనివారం ఉ.11.50 గం.లకు జి.డి.నెల్లూరు మండలం రామానాయుడు పల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని, ప్రజా ప్రతినిధులు, అధికారుల నుండి స్వాగత సత్కారాలు అందుకున్న అనంతరం మ.12.00 నుండి మ.12.20 గం.లకు వరకు ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. మ.1.00 గం. లకు జి.డి. నెల్లూరు మండల కేంద్రం చేరుకుని మ.1.30 గం.ల వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుకుని పెన్షన్ పంపిణీ చేయనున్నారన్నారు. తదుపరి మ.1.30 గం.ల నుండి మ.1.55 గం.ల వరకు "పది - సూత్రాలు" అంశం పై వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలిస్తారని, అనంతరం మ.1.55 నుండి మ.2.55 గం.ల వరకు గ్రామస్తులతో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నారన్నారు. మ.3.00 గం.లకు రామానాయుడు పల్లి చేరుకుని స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశంలో పాల్గొంటారని, మ.3.30 గం.లకు హెలిప్యాడ్ చేరుకుని తిరుపతి తిరుగు ప్రయాణం అవుతారని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల హామీల అమలు దిశగా రాష్ట్ర బడ్జెట్

### - ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా.. సూపర్ సిక్స్ సాకారం చేయడంలో భాగంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు చేసిందని, రాష్ట్ర ప్రజల అభివృద్ధిని.. మంచిని కోరే ప్రభుత్వం కాబట్టే.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రాష్ట్ర బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా బడ్జెట్ ను ప్రవేశపెట్టినట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిలో అత్యంత కీలకమైన అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణాన్ని గత వైకాపా ప్రభుత్వం కుట్రపూరితంగా మరుగునపరిస్తే.. నేడు కూటమి ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి రూ.6వేల కోట్లు, పోలవరం నిర్మాణానికి రూ.6,705 కోట్లు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రానికి మంచి జరిగేలా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడుతూ, ఎన్నికల హామీలకు అవసరమైన నిధులను కేటాయించడం శుభ పరిణామమన్నారు. తల్లికి వందనం కు రూ.9,407 కోట్లు కేటాయించడం, అన్నదాత సుఖీభవ రూ.6,300 కోట్లు కేటాయించారన్నారు. వీటితోపాటు సాగునీటి ప్రాజెక్టులకు, వ్యవసాయ రంగానికి, విద్యా, వైద్య, శాఖలకు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సమచితస్థాయిలో కేటాయింపులు జరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, గృహ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయడంతో పాటు, గృహ నిర్మాణాలు ఊపందుకుంటాయన్నారు. బడ్జెట్లో మొదటిసారిగా భాషాభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.



# శరవేగంగా సీఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా జీడి నెల్లూరు మండలంలో పెన్షన్లు పంపిణీ నేపథ్యంలో శుక్రవారం జీడి నెల్లూరు హరిజన వాడ, రామానాయుడు పల్లిలో సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాటు కు సంబంధించి వేగంగా ముందస్తు ఏర్పాట్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పి.వెంకటేష్, ప్రభుత్వ విప్ మరియు జీడి నెల్లూరు శాసనసభ్యులు డా .వి.ఎం థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు లతో కలసి పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు..ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి అన్ని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థ వంతంగా నిర్వహించేలా బాధ్యతతో పని చేయాలన్నారు. కాన్వాయ్ నిర్వహణ, ప్రజా వేదిక, సంబంధిత అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త,ప్రభుత్వ విప్, జీడి నెల్లూరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, ఎస్పిలతో చర్చించారు.ఈ ఏర్పాట్లు పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, కడ పిడి వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ,



అడిషనల్ ఎస్పి శివానంద కిషోర్,డిటిసి నిరంజన్ రెడ్డి , డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి, చిత్తూరు,పలమనేరు ఆర్డీఓ శ్రీనివాసులు, భవానీ,ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్, డిఎస్ఓ శంకరన్ డీఎస్పీ సాయినాథ్, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్లకు

# వరసిద్ధిని పట్టు వస్త్రాలు

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వరసిద్ధి వినాయక స్వామి కాణిపాకం గుడి తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్‌కి శ్రీకాళహస్తి స్వామీ ఆలయ ఈవో టి బాపిరెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చెంచయ్య నాయుడు దేవస్థానం తరఫున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. వేద పండితులు పాల్గొన్నారు.





# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సైన్స్ దినోత్సవ వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఫిజికల్ సైన్స్ విభాగంలో నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్ సర్ సి వి రామన్ కనుగొన్న లైట్ స్కటరింగ్ దాని యొక్క ఉపయోగాలు గురించి చర్చ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రొఫెసర్ శ్రీదేవి అధ్యక్షత వహించగా స్ వి యూనివర్శిటీ భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ హేమలత రుద్రమదేవి పాల్గొని రామన్ ఎఫెక్ట్ గురించి దాని యొక్క అనువర్తనాల గురించి ఉపన్యాసం ఇచ్చి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఫిజికల్ సైన్స్ బోధన, బోధనేతర సిబ్బంది కలిసి విజయవంతం చేశారు.

# కూటమి తొలి బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి తొలి అడుగులు

### - టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** గత వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ఏర్పడిన తర్వాత తొలి బడ్జెట్లో ఏపీ రాష్ట్ర అభివృద్ధికి సీఎం నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ బాబు,పయ్యావుల కేశవ్ లు తొలి అడుగులు వేయడం అభినందనీయమని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు,మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ తెలిపారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మతో కలిసి ఆయన మాట్లాడారు.ఏపీలో గత వైసిపి రాక్షస పాలన పోయిన తర్వాత కూటమి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలలోనే రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు.2025 -26 కూటమి బడ్జెట్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో 3 లక్షల 22 ,350 కోట్లు నిధులు విడుదల చేశారు. ఈ నిధుల ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రైతులు ఉద్యోగులు , విద్యార్థిని విద్యార్థులు యువత తో పాటు సూపర్ సిక్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు అభినందనీయమన్నారు.ఈ బడ్జెట్ ఒక నూతన వరవడిని సృష్టించిందని కొనియాడారు.ప్రధానంగా మాజీ సీఎం స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రధానంగా పంచాయతీల అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి



పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి బడ్జెట్ మరెన్నో లేదని రాష్ట్రంలోని ప్రజలు మేధావులు హర్షిస్తున్నారని అన్నారు.ఈ బడ్జెట్లో రైతులకు పెద్దపీట,విద్య వైద్య తరంగానికి పంచాయతీల అభివృద్ధికి ప్రధానంగా అర్బన్ పరిధిలోని పేదల అభ్యున్నతికి ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్ టి బి సి మైనారిటీ రైతుల పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి కూడా నిధులు కేటాయించడం సీఎం గొప్పతనాన్ని వివరించారు.ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తున్నారని కొనియాడారు. సమావేశంలో టిడిపి నేతలు జయరాం, హేమంత్,రాజయ్య, చెంగయ్య, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.44 లక్షల విరాళంతో ఒకరోజు అన్నప్రసాద వితరణకు అవకాశం

### - దాతలు స్వయంగా వడ్డించవచ్చు
### - దాతల పేరు ప్రదర్శన

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశ విదేశాల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు రుచిగా, శుచిగా ఒక రోజు అన్నప్రసాదాలు అందించేందుకు టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఒక రోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే. ప్రస్తుతం అన్నప్రసాద వితరణ కోసం విరాళాల వివరాలు. ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణకు రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. (కాగా ఇందులో ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్న భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు) దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరును వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు.

## జీడి నెల్లూరుపై సీఎం వరాలు జల్లు కురిపించేనా

**మొదటిపేజీ తరువాయి....** నారా చంద్రబాబు నాయుడు నిప్పులు కక్కారు. అవినీతిని అంతమొందించి రాష్ట్రంలో మంచి పరిపాలన తీసుకువస్తానని సమావేశంలో నొక్కి వక్కాణించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం పురుడు పోసుకున్న అప్పటినుండి మూడు పర్యాయాలు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలోజెండా ఎగురవేయలేదు. దీంతో కార్యకర్తలు నిరుత్సాహం చుట్టిముట్టేసింది. 2024 ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని మహిళలను,యువకులను అభ్యర్థించి జీడీ నెల్లూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా డాక్టర్ వి.ఎం థామస్ను సభా వేదికపై చంద్రబాబు నాయుడు పరిచయం చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని రావాలని నియోజక ప్రజలను కోరారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేపట్టడం ఖాయమని చంద్రబాబు నాయుడు రా కదలిరా సమావేశంలో సంకేతకం పంపించారు. దీంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా డాక్టర్ వి.ఎం థామస్ శాసనసభ్యులుగా ఎన్నికై నియోజకవర్గానికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రిని ఒప్పించి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రిని తమ నియోజకవర్గానికి రప్పించి, నియోజకవర్గానికి కావలసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి, నిధులను మంజూరు చేపించుకోవాలన్నా తపనతో థామస్ సీఎం చంద్రబాబు నాయుడు ని ఆహ్వానించినట్లు సమాచారం. ఏది ఏమైనా నియోజకవర్గంలో పరిశ్రమలు తెప్పించుకోవాలన్నా తపనతో శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. నియోజకవర్గానికి పరిశ్రమలతో పాటు, నియోజకవర్గానికి కార్పొరేట్ వైద్యశాల, నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల్లో 50 పడకుల వైద్యాన్ని, ప్రాజెక్టుల బలోపేతం, పేదరికం లేని జీడీ నెల్లూరు ను తీర్చిదిద్దడం, మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు కావలసిన ఏ ఏర్పాట్లపై ప్రణాళికలను రూపొందించి సీఎం దృష్టికి శాసనసభ్యులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. వెదురుకుప్పం, కార్వేటి నగరం మండలాలను తిరుపతి జిల్లాలో కలిపే పనిని సీఎం సభా వేదికలో ప్రస్తావిస్తారన్న సమాచారం ఊపొందుకుంది. దీనితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గానికి ఎటువంటి వరాల జల్లులు కురిపిస్తారో నననియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అంకెల గారడీ. అమలు శూన్యం..రాష్ట్ర బడ్జెట్‌పై ఎంపీ మద్దిల ద్దేవా

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బడ్జెట్ పై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్ వలన ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. పిట్ట కొంచం కూత ఘనం అనిపించేలా ఉందని విమర్శించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు నిధుల కేటాయింపు చూసినట్లయితే బారీగా లబ్దిదారుల సంఖ్యలో కోత పడుతుందనే వాస్తవాలని చెప్పకనే చెబుతుందని అన్నారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీ నుంచి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకోలేక ఈ రెండు పథకాలకు నిధులు కేటాయించినట్లు కనిపిస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీలలో మిగిలిన పథకాలు అయిన



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 పథకాలకు మోక్షమెప్పుడో చెప్పలేని దయనీయ స్థితిలో ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుందని అన్నారు. దీపం సిలిండర్లకు, పించన్ల పథకాలకు కూడా ఈ బడ్జెట్ లో నామ మాత్రపు నిధులు కేటాయించారని వెరసి లబ్దిదారుల కోత తప్పేలా లేదని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, కేవలం అంకెల గారడీ చేయడం దారుణమని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి వ్యాఖ్యానించారు. ప్రజలు ఈ అసమతుల్య బడ్జెట్‌ను ఖండించాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

## శ్రీవారిని సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో మాజీ మంత్రి జానారెడ్డి, విధాన్ సభ లోకల్ ఫండ్స్ అకౌంట్ కమిటీ సభ్యులు, చైర్మన్ సంజయ్ రతన్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

**శ్రీవారిని దర్శించుకున్న దర్శకుడు వంశీ పైడిపల్లి:** వేంకటేశ్వరుని ప్రముఖ సినీ దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం అభిషేకం సేవలో స్వామివారి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపం లో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలు సత్కరించారు.

**శ్రీవారి సేవలో హన్సిక మౌత్వానీ దంపతులు:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకి హన్సిక మౌత్వానీ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో భర్త సోహైల్ ఖతురియాతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.







## బీసీ కార్పొరేషన్ ఋణాలకు ఇంటర్వ్యూలు : కమిషనర్

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో బీసీ కార్పొరేషన్ రుణాలుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మార్చి 4వ తేదీ మంగళవారం జరగబోయే ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజుల్లుల్లా తెలిపారు. లబ్ధిదారులందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో బ్యాంకర్ల నిర్వహించే ఇంటర్వ్యూలకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. నాయుడుపేట మున్సిపల్ పరిధిలో 50 యూనిట్లు మంజూరు అయ్యాయని ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు 15, కెనరా బ్యాంకు 10, ఇండియన్ బ్యాంకు 10, యూనియన్ బ్యాంక్ వన్ 7, యూనియన్ బ్యాంకు టు 8 చొప్పున మొత్తం 50 యూనిట్లు మంజూరయ్యాయని కమిషనర్ వివరించారు.

## ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిన బడ్జెట్ : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు.



గత ప్రభుత్వ పాలనలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేలా అన్ని రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథలకు నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. సాధారణ ఎన్నికల్లో సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేలా బడ్జెట్ భరోసా కల్పించిందని ఆయన చెప్పారు.

## విజయం విద్యాసంస్థలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు స్థానిక నాయుడు బిల్డింగ్స్ లోని విజయం డిగ్రీ కళాశాల, సుందర రాజపురం.సీ.బి.యస్.ఇ స్టేట్ పాఠశాలలో విడివిడిగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ శాస్త్ర, సాంకేతిక నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఇందులో "లైటింగ్ కండక్టర్, ద్రవాలలో అయస్కాంత త్రి డి క్షేత్రాలు, ఆటోమేటిక్ రెయిన్ డిటెక్టర్–క్లాత్ కలెక్టర్, మానవ శరీరం–అవయవనిర్మాణం, మానవ అస్థిపంజరం, గుండె,కన్ను అంతర్నిర్మాణం పనితీరు, కర్బన పదార్థాలు–అణువుల నిర్మాణం మొదలగునవి చూపరులను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత డా. ఎం తేజోమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న విజ్ఞానాన్ని విద్యార్థులు సక్రమంగ వినియోగించుకొని నైపుణ్యత పెంచుకొని





భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం శైలజమూర్తి విజ్ఞాన ప్రదర్శనలను సందర్శించి సైన్స్ యొక్క ప్రాధాన్యాన్ని వివరించారు. అనంతరం ఉత్తమ నమూనాలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీ.బి.యస్.ఇ ప్రధానోపాధ్యాయురాలు ఎం.బి.కౌసల్య, స్టేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.

## విద్యార్థులు సాంకేతికత పై అవగాహన కలిగి ఉండాలి

**- పాఠశాల కరస్పాండెంట్ శైలజా కుమారి**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులు సాంకేతికత పై అవగాహన కలిగి ఉండా లని బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ శైలజా కుమారి



తెలిపారు. శుక్రవారం నగరం లోని స్థానిక సంతపేట నందుగల బృందావన్ స్కూల్ ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం పాఠశాల కరస్పాండెంట్ శైలజా కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందు లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్ నమూనాలను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. వీటితో పాటుగా రోబోటిక్ వర్కింగ్ మోడల్ ని సహితం ప్రదర్శించారు. జంక్ ఫుడ్ వాడడం వల్ల వచ్చే నష్టాలను ఆరోగ్యకరమైన పదార్థాలను తినడం వల్ల వచ్చే లాభాలను చిన్నారులు నమూనాలను తిలకించడానికి వచ్చిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కన్నలి అగస్తేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి శ్రీ దుర్గా సమేత అగస్తీశ్వర స్వామి దేవాలయంనకు కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి విచ్చేశారు. వారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. కన్నలీ ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులను గ్రామస్తులతో కలిసి ఘన స్వాగతం పలికి స్వామి ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ ఈఓ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పంచాయతీ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఎం.బుక్‌లో వర్క్ నమోదు కోసం చిన్నగొట్టిగల్లుకు చెందిన కాంట్రాక్టర్ గిరీష్ నుంచి ఈఓ మహేశ్వరయ్య రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ మేరకు బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా ఈఓ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో అడిషనల్ ఎస్పీ విమల కుమారి, డీఎస్పీ ప్రశాంతి, సీఐ మల్లిఖార్జున పాల్గొన్నారు



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సమాగ్రి పంపిణీ



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని చిన్న గొట్టిగల్లు-భాకరపేటలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సమాగ్రిని వైయస్ఆర్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అందజేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు, భాకరాపేట ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులుపబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతుండటంతో చిన్నగొట్టిగల్లు మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు హరినాథ్ ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిపరీక్షా సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయొద్దని, పరీక్షలంటే భయపడాల్సిన పని లేదని, ఒక ప్రణాళికతో చదవితేమంచిమార్కులుసాధించవచ్చన్నారు. 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు బాగా రాసి మంచిమార్కులుతెచ్చుకోవాలని తెలిపారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. పట్టుదలతో చదివి అనుకున్నదిసాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నేతలు ఓబుల్ రెడ్డి, చెంగల్ రెడ్డి ,మోహన్, భూపాల్, రవికుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, షాభాద్ లు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ



**పాకాల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తురకపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాష పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం స్థానిక యన్. వి.యన్.పాఠశాల పాకాల నందు మండల విద్యా శాఖాధికారి బాబ్జి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఖాదర్ బాష చాలా సౌమ్యుడు అని కొనియాడారు. 41 సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో ఎటువంటి చిన్న మచ్చ లేకుండా పని చేసారని పేర్కొన్నారు. విద్యార్థులను తమ పిల్లల వలే చూసుకున్నారని అన్నారు.తురకపల్లి పాఠశాలను ఆదర్శంగా తీర్చి దిద్దారని పేర్కొన్నారు. ఎంఈఓ.2 లింగయ్య మాట్లాడుతూ ఖాదర్ బాషాకి చాలా ఓపిక అని అన్నారు. అనంతరం మండల ఉపాధ్యాయులు ఖాదర్ బాషా చిన్ననాటి స్నేహితులు, ఇతర మండల ఉపాధ్యాయులు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,బంధువులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ

**కుప్పం, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా కుప్పం పబ్లిక్ స్కూల్ నందు వైభవంగా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రదర్శనలు వర్కింగ్ మోడల్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. గాలిలో బొగ్గు పులుసు వాయు శాతం తగ్గించడం, ఆహారంలో అడల్టరెంట్ల కోసం పరీక్ష, స్మార్ట్ హాజరు, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్, వర్చువల్ రియాలిటీ, ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్, నీటి మట్టం సూచిక, అరటిపండు నుండి డిఎన్ఎ వెలికితీత, టెస్లా కెనిసిస్, తల్లిదండ్రులు ఇటువంటి కార్యక్రమాలలో తమ పిల్లలు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచినందులకు సంతోషంగా ఉందని, పిల్లలను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ శ్రీమతి శాంతా నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ఇతర సైన్స్ ఉపాధ్యాయులు విచ్చేసి తమ అభినందనలు తెలిపారు.



## చొక్కలింగంకి పలువురు నివాళులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని చిత్తూర్ పుత్తూరు జాతీయ రహదారి అన్నూరు గ్రామం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంగాధర నెల్లూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ చిన్నాన్న, చొక్క లింగం మృతదేహానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్, ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, నాగేశ్వరరాజు, జనార్దన్ రాజు, హేమంత్ రెడ్డి, రవి యాదవ్, రాధాకృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ఎనలేని కృషి చేశారని వీరి సేవలు మరువలేమన్నారు. ఇతని మృతి పట్ల పార్టీకి తీరంలోటు అన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడుగా షేక్ ఫిరోజ్ అహ్మద్

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** బంగారుపాలెం మండల కేంద్రానికి చెందిన అన్ను పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షులుగా పని చేశారు. ఈయను సేవను గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం జిల్లా అధ్యక్షులు గా ఎన్నుకున్నారు.ఈయన సమాజ సేవతో గుర్తింపు తెచ్చుకున్నారు. కరోనా సమయంలో కవిడ్ మృతదేహాలకు దహనక్రియలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు కూడా అనాధ శవాలకు అంతక్రియలు నిర్వహిస్తున్నారు.



# రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం

### - చిత్తూరు అర్బన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకుని పరిష్కరించడం జరుగుతోందని చిత్తూరు అర్బన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ఫిర్యాదిదారుల భూ సమస్యలను పరిష్కరించి వారికి వన్ బిని ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాల మేరకు చిత్తూరు అర్బన్ రెవెన్యూ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కానీ భూ సమస్యలను రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఫిర్యాదుల ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. చిత్తూరులో గల 75 దొడ్డిపల్లి రెవిన్యూ కు సంబంధించిన ఎనిమిది మంది ఫిర్యాదిదారులకు మ్యూటేషన్ ద్వారా ఆన్లైన్లో వారి పై వన్ బి ఖాతాను ఏర్పాటు చేయడం తో పాటు వారికి నూతన పాసు పుస్తకాలను సహితం వారి ఇంటి వద్దకే పంపేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన 348 ఫిర్యాదులకుగాను 240 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మిగిలిన ఫిర్యాదులను సహితం త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. చిత్తూరు అర్బన్ రెవెన్యూ పరిధిలో భూ కబ్జాలకు పాల్పడిన, దొంగ పట్టాలను సృష్టించి ప్రజలను మోసగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**శ్రీ కాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణం దేవస్థానం ప్రాంగణములో బాల్య వివాహాన్ని నిర్మలిద్దాం అనే అంశంపై మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు బాల్య వివాహాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు గుమ్మల రాజేశ్వరరావు, శ్రీరామ్, ప్రజ్ఞ శ్రీ, కె సునీత, రజిని కుమారి. పారా లీగల్ వాలంటీర్స్. కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాకాల టైలర్లకు సమగ్ర చట్టం అమలు చేయాలి



**పాకాల, మేజర్ న్యూస్:** టైలర్లకు సమగ్ర చట్టం అమలు చేసి టైలర్ ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కర్ణాటకలో టైలర్లకు16000 వేతనం ఇస్తున్నారని ఆంధ్రాలో కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా టైలర్ సంఘం సీనియర్ నాయకులు సరిఫ్ మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో 25 సంవత్సరాలుగా టైలర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము అని తెలియజేశారు. అదేవిధంగా రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ప్రసాద్, టైలర్ సంఘం అధ్యక్షులు వేణు టైలర్ సంఘం ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, శేఖర్ రెడ్డి, హబీబ్, సహాయ కార్యదర్శి, త్యాగరాజులు అధ్యక్షులు చంద్ర ఇతర టైలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి నిశిత పరిశీలన అలవర్చుకోవాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే నిశిత పరిశీలన, తార్కిక ఆలోచన అలవర్చుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్స వం సిఆర్‌సి పరిధిలో హెచ్.ఎం కేశవులు అధ్యక్షతన జాయింట్ సెక్రటరీ రాబర్ట్ జయశీలన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మొత్తం 20 పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు వివిధ అంశాలపై సైన్స్ నమూనాలు,వక్తృత్వ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ప్రాథమిక స్థాయి, ప్రాథమికోన్నత స్థాయి, హై స్కూల్‌లలో ఈదువారిపల్లె పాఠశాల గణేష్ ,డీ.ఎం.పురం వేద శశాంక్,సురేంద్రనగరం అనూషలు ప్రథమ బహుమతి పొందినట్లు హెచ్.ఎం తెలిపారు.కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు డిల్లి బాబు,రాములు,రాబర్ట్ జయశీలన్, గోపీనాథ్,అమర్నాథ్, ఎం.ఎం. సురేష్, వేణు, సెల్వి, ద్రాక్షాయని, హిమ బిందు, తిరుమల రాజు, హరిత, మాలతి, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, సి.ఆర్పి కా,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్య చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**నగరి, మేజర్ న్యూస్:** నేడు( శనివారం) శ్రీ పద్మావతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నగరిలోని శ్రీ సూర్య హాస్పిటల్, పోలీస్ స్టేషన్ పక్కన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ జరుగుతుంది. తలనొప్పి తల తిరగడం పక్షవాతం కాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులు జ్వరం పిల్లలు లేని వాళ్ళు మతిస్థిమితం సరిగా లేనివారు ఉచితంగా చూసి వారికి తగిన మందులు ఉచితంగా అందించబడునని తెలియజేసారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలో నూతనంగా ఏర్పడిన 5 క్లస్టర్ రిసోర్సెస్ సెంటర్లు అయిన సిఆర్‌సి ఉర్దూ ఉన్నత పాఠశాల, సిఆర్‌సి గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, సిఆర్‌సి బాలికల ఉన్నత పాఠశాల సిఆర్‌సి దొడ్డిపల్లి ఉన్నత పాఠశాల సిఆర్‌సి కొలమాసనపల్లి ఉన్నత పాఠశాలలో వీటికి అనుబంధ ప్రైమరీ పాఠశాల నుండి3 ,4, 5 తరగతులు విద్యార్థులు హైస్కూల్ నుండి 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వారు తయారు చేసుకున్న విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టును వారివారి సిఆర్‌సి హెడ్ క్వార్టర్సలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి పి.లీలరాణి బాలికల ఉన్నత పాఠశాలగవర్నమెంట్ పాఠశాలలో జరుగుతున్న విజ్ఞాన ప్రదర్శనను వీచించారు. కార్యక్రమంలో పెంగరగుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లత, ఉపాధ్యాయులు భృంధం, శంషీర్, ఉపాధ్యాయులు,సి ఆర్ ఎం టీ లు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతికతోనే దేశాభివృద్ధి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** దేశం అభివృద్ధి చెందా లంటే శాస్త్ర సాంకేతిక రంగాలు పురోగతి సాధించాలని ది స్కూల్ కరస్పాం డెంట్ జనార్దన్ రావు జె.పవార్ అన్నారు. అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణం ది స్కూల్లో యేర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వృద్ధి చేయడానికి ఈ సైన్స్ ప్రయోగాలు ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థులు సుమారు రెండు వందల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వీటిలో ప్రధానంగా హైడ్రాలిక్ బ్రిడ్జి, వాటర్ పురిఫైర్, డయాలసిస్ సిస్టమ్, గుండె రక్త ప్రసరణ, డ్రిప్ ఇరిగేషన్, పొల్యూషన్ తదితర అంశాలు తల్లి దండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అల్లా గుంట సమీపంలో చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెదురు కుప్పం మండలం చవట గుంట చెందిన గోవర్ధన్ ద్విచక్ర వాహనంలో నడుపుతూ గాయపడి తిరుపతిలో రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు.



## రైతులకు విశిష్ట గుర్తింపు.. కార్డు నమోదు

**కుప్పం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ అడవి ములకలపల్లి గ్రామంలో రైతులకు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి మాట్లాడుతూ రైతులకు విశిష్ట గుర్తింపు కార్డు వలన దేశంలో ఎక్కడైనా రుణ అర్హత, రుణ



బకాయిలు ఇతర సంక్షేమ పథకాల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. వ్యసాయ రంగంలో అన్ని సంక్షేమ పథకాలకు దీనిని తప్పనిసరి చేయనున్నారు. పండించిన పంటలకు మద్దతు ధర పొందేందుకు, మార్కెట్‌లో సులువుగా విక్రయించుకునేందుకు ఉపయోగపడుతుంది. ఎరువుల సరఫరా, లభ్యత, పంట రుణాల వివరాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే సత్వర పరిహారం అందుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం, మణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయసుధ, రైతులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన ఆవిర్భావ దినోత్సవం



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలలోని మంగళపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక , 38వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ దినోత్సవం రోజునే 1988 ఫిబ్రవరి 28న జన విజ్ఞాన వేదిక ఆవిర్భవించిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల లో మూఢనమ్మకాలను తొలగించడం కోసమై సైన్స్ మ్యాజిక్ షో ను నిర్వహించారు. ఈ మ్యాజిక్ షోలో చేతిలో కర్పూరం వెలిగించి నోట్లో వేసుకోవడం, విద్యార్థి తలపై మంట వెలిగించడం, సూలాన్ని నాలుకపై గుచ్చుకోవడం మొదలైన వాటిపై మ్యాజిక్ ను నిర్వహించి అందులో దాగి ఉన్న సైన్స్ నియమాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె .ఎస్. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ దినోత్సవ సందర్భంగా ఈరోజు పాఠశాలలో అనేక ప్రయోగాలను నిర్వహించారని దీని ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. సైన్సు ఉపాధ్యాయులు పిల్లారప్ప, ప్రేమ కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి సంజీవి భారతి ధన శేఖర్ మోహన్ రెడ్డి సంపంగి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా సైన్స్ డేను నిర్వహించారు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా డాక్టర్ సివి రామన్ జన్మదిన పురస్కరించుకొని సైన్స్ డే ను నిర్వహించడం విధితమే క్లస్టర్ పరిధిలోని 20 పాఠశాలల విద్యార్థులు తమ యొక్క నమూనాలను ప్రద



ర్శించారు. ఎంఈఓ తిరుమలమ్మ ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు రెడ్డి లు ప్రసంగిస్తూ మన నిత్య జీవితంలో సైన్స్ ఒక భాగం అయింది అన్నారు. నేటి విద్యార్థులే రేపటి సైంటిస్టులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలన్నారు విద్యార్థులు తయారుచేసిన నమూనాలు చాలా అద్భుతంగా ఆకట్టుకున్నాయని తెలియజేశారు. విజేతలుగా బహుమతులు ప్రధానం చేశారు. న్యాయ నిర్ణయాలుగా ఎంఈఓ తిరుమలమ్మ పిజిపి సుదర్శన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ జాయింట్ సెక్రటరీ జగన్మోహన్ రెడ్డి, హరి, శంకరయ్య, రమేష్, మురళి, ఈశ్వర్, సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, సుధాకర్, ప్రతిమ, ఉమా శంకర్ రెడ్డి, శివప్రసాద్, పూర్ణిమ, క్లస్టర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మిద్దింటిని సత్కరించిన మోహన్ బాబు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణను ప్రముఖ నటుడు ఎంబియు యూనివర్సిటీ వ్యవ స్థాపకుడు డాక్టర్ మోహన్ బాబు ఘనంగా సన్మానించారు విద్యానికేతన్ లోని శిరిడి సాయి బాబా ఆలయానికి మిద్ధింటిని ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం షిరిడి సాయిబాబా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి మొక్కులు చెల్లించారు.

## ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శనలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా రాజ గోపురం వెనుక స్వర్ణ ముఖి నది ఒడ్డున ఏర్పాటు చేసిన ధూర్జటి కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈనేపథ్యంలో దేవస్థానం కూడా స్థానికులకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. శుక్రవారం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన



ఎం.ఆర్.ప్రభాకర్, ఎంఆర్. దేవి కుమార్తె మౌనిషా ప్రదర్శనకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. అనంతరం మౌనిషాకు ధూర్జటి కళా పాంగణం ఇన్చార్జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మెమొంటోతో పాటు ప్రశంసా పత్రంను అందించి దేవస్థానం కండువాతో సత్కరించారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ విధుల నిర్వహణలో అంకితభావంతో, సేవాభావంతో పనిచేసిన ఉత్తమ అవార్డు గ్రహీత విశాల సేవలు నేటితరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. తిరుపతి నగరంలోని ఎస్వీజెనెమ్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేసిన ఉపాధ్యాయురాలు విశాల పదవీవిరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ విశాల విద్యార్థుల సంక్షేమానికి, పాఠశాల అభివృద్ధికి,సామాజిక సేవా కార్యక్రమాలకు ఇతోధికంగా విరాళాలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. ఎస్టియు రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ, చిరునవ్వుతో తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి నేటితరం ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల యొక్క ప్రాముఖ్యతను వివరించడంలో విశేష కృషి చేశారన్నారు. తిరుపతి అర్బన్ ఎంఈఓ 2 భాస్కర్ నాయక్ మాట్లాడుతూ సైన్స్ డే రోజున సైన్సు ఉపాధ్యాయురాలిగా పదవి విరమణ



చెందడం కొందరికే దక్కుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్ మాట్లాడుతూ విశాల మేడమ్ నలుగురు పిల్లలు అమెరికాలో స్థిరపడి మంచి స్థాయిలో ఉండడం చదువు పట్ల తనకున్న నిబద్ధత అని కొనియాడారు. ఎస్‌టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మునికృష్ణనాయుడు మాట్లాడుతూ ఎస్‌టియు చేపట్టిన ప్రతి కార్యక్రమానికి తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించడంలో ముందుండేవారన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు జగన్నాథం, మునికృష్ణనాయుడు, మురళీకృష్ణ,రేణుక దేవి, హరి ప్రసాద్‌రెడ్డి, రమేష్ నాయక్, యుటిఎఫ్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఖాదర్ బాషా, యామిని, పాఠశాల ఉపాధ్యాయులు సోమశేఖర్ రెడ్డి, విజయ కుమారి, సుధా, రామచంద్రారెడ్డి శ్రీనివాసులు ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా రాష్ట్రబడ్జెట్

**గుడిపాల, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా రూ 3.24 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ అని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో పాలన పూర్తిగా విఫలమై విధ్వాంసం దిశగా జరిగింది అన్నారు. జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో 2024 లో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టారు. 2014 నుండి 2019 వరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు అంకెల వృద్ధిరేటు నమోదు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నకు చేరుకుంది అప్పు తీసుకునే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలింది. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మరియు మహిళలకు ఉచిత బస్సు కోసం నిధులు కేటాయించి రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు



చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ 48 వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతులకు మద్దతు ధర. సబ్సిడీ విత్తనాలు ఎరువులు డ్రిప్ పరికరాలు సరఫరా చేసి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీరం చేసి నిధులను పక్కదారి పట్టించిందన్నారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో స్థానిక పంచాయతీ వ్యవస్థను భూలోపేతం చేస్తూ 18,847 కోట్లు కేటాయించి గ్రామీణాభివృద్ధి తోడ్పడుతుంది పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

## తప్పు చేసిన వారు తప్పించుకోలేరు : విజయ్ మల్లాం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వంద ఎలుకులను తిన్న పిల్లి తీర్థ యాత్రలకు వెళితే చేసిన పాపం పోతుందా రాజా అన్న చందాగా అధికారం అండగా ఉందని అడ్డగోలుగా వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకొని పోతుందని చట్టం చూస్తూ ఊరుకోదని పెళ్లకూరు మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ మల్లాం హెచ్చరించారు. పోసాని కృష్ణ మురళి అరెస్ట్ పై స్పందించిన జనసేన అధ్యక్షులు విజయ్ కుమార్ మల్లాం అరెస్ట్ ను సమర్థించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారం అండతో గత ఐదేళ్లు వైసీపీ నేతలు ఎంతటి దుర్మార్గంగా రాష్ట్ర ప్రజలంతా చూసారన్నారు. నంది అవార్డులపై కూడ ఇష్టారీతిగా ప్రవర్తించా రన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్



విషయంలో నాడు ఎంతటి పరుష పదజాలంతో దూషించారో ప్రజలందరికి గుర్తుందన్నారు. అలాంటి వారి విషయంలో నేడు చట్టం తన పని చేసుకుపోతుంటే వైసీపీ నాయకులు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో వారికే తెలియాలన్నారు. ఇదేళ్ల పాటు దాడులు, దుర్మార్గాలు, తప్పుడు కేసులు, తప్పుడు పోస్టింగ్ లతో పెట్రేగిపోయిన వైసీపీ నాయకులు ఇప్పుడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడాలంటేనే భయపడే పరిస్థితులు కల్పించిన ఘనత మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డిదే అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో న్యాయబద్ధమైన పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. పోసాని కృష్ణ మురళి సహా తప్పు చేసిన ఎవరిని కూడ చట్టం నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు.

## ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

**యాదమరి, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినోత్సవం యాదమరి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద



ర్భంగా ఉన్నత పాఠశాల యందు వైజ్ఞానిక ప్రదర్శన పాఠశాల స్థాయి, క్లస్టర్ స్థాయి నందు ఏర్పాటు చేసి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రంగవల్లుల రూపంలో సైన్స్ పటాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాఠశాల నందు దేశ విదేశాలకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తల చిత్రపటాల గ్యాలరీ ఏర్పాటు చేశారు. క్లస్టర్ పరిధిలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్ సివి రామన్ యొక్క జీవిత విశేషాలు, ఆయన చేసిన ఆవిష్కరణలు, వాటి ప్రాముఖ్యత, నిత్యజీవితంలో వాటి ఉపయోగం మొదలైన వివరాలను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిరాజా సైన్స్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి విజయ్ కుమార్ కల్పలత కిరణ్మయి లక్ష్మీప్రసాద్ వేణు సునీల నిర్మల అదేవిధంగా క్లస్టర్ జాయింట్ సెక్రెటరీ సురేష్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లారీ కింద పడి వ్యక్తి మృతి

పెళ్లకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చవటకండ్రిగ జాతీయ రహదారిపై శుక్రవారం లారీ కింద పడి వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందుకున్న నాయుడుపేట రూరల్ సిఐ సంఘమేశ్వర్ రావు,స్థానిక



ఎస్సై నాగరాజు హుటా హుటిన ఘటనా స్థలానికి చెరుకొని రోడ్డు ప్రమాదాన్ని పరశీలించారు. పోలీసులు కథనం మేరకు బాతులు మేపుకొని జీవనం సాగించకుందామని కోవూరు నుండి మండలంలోని టెంకాయతోపు గ్రామ పంటపొలాల్లోకి వలస వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం చలంచర్ల రామయ్య (58) భోజనం తీసుకొని సైకిల్‌లో తిరిగి వస్తున్న క్రమంలో నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వెళ్తున్న లారీ ముందు ఉన్న లారీని ఓవర్ ట్రాక్ చేసే క్రమంలో అదుపుతప్పి పొలాల్లో పడింది. రోడ్డుపై సైకిల్ మీద వెళ్తున్న వ్యక్తి లారీ కింద పడిపోయి అక్కడికక్కడికే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నాయుడు పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# దక్షిణ కైలాస వాసుని కళ్యాణానికి సర్వం సిద్ధం

## కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న శివ పార్వతులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం అయింది. కళ్యాణ వేదిక ముస్తాబయింది. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్కంధ రాత్రిని పురస్కరించుకొని స్వామి అమ్మవార్ల కళ్యాణం కోసం పట్టణం పెండ్లి మండపంను ముస్తాబు చేశారు. పెండ్లి కుమారుడు అయిన




స్వామి వారు గజ వాహనంపై అమ్మవారు సింహ వాహనం పై కొలువు తీరారు. పెండ్లి పెద్ద అయిన చండికేశ్వరుడు అమ్మ వారితో పాటు వివాహ వేదిక వద్దకు చేరుకున్నారు.

వేద పండితులు వివాహ కార్యక్ర మంనకు అవసరమైన పూజాది కార్యక్ర మాలు చేపట్టారు. ఆలయ అధికారులు, పురప్రముఖు లు, నూతన వధువరులు కళ్యాణ వేదిక వద్ద ఆశీనులై య్యారు. శనివారం తెల్లవారు జామున మూడు గంటలకు నిర్వహించనున్న స్వామి అమ్మ వార్ల కళ్యాణ గడియలకోసం సమస్త దేవగణంతో పాటు భక్తులు ఎదురు చూస్తున్నారు.

# పకృతి వ్యవసాయం అధికంగా జరిగేలా చూడాలి

**గ్రామ స్థాయి, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి రైతులకు ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టి అవగాహన కల్పించాలి**

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరేన్స్ హాలు నందు జరిగిన గ్రామస్థాయి, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి రైతులకు ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంపై కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్ సంబందిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లడుతూ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయంపై చిన్న సన్నకారు రైతులకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని తెలిపారు కాషాయం ద్వార పంటలు పండించే పద్దతిని రైతులకు తెలపాలన్నారు. ఈ ప్రకృతి వ్యవసాయంలో కూరగాయలు, ఆకూ కూరలు పండించడం ద్వారా పెట్టుబడులు తగ్గుతుందని, రైతులు పండించే పంటలు అధిక దిగుబడి వస్తుందని దినవలన చిన్నసన్న రైతులు లభపడుతారని తెలిపారు. రైతు సాధికార సంస్థ ఆర్గానిక్ కార్యక్రమం ద్వారా, ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా విస్తరించే లక్ష్యంతో అన్ని గ్రామాలు రైతులతో వ్యవసాయాన్ని లాభదాయకంగా, స్థిరంగా, వాతావరణ అనుకూలంగా మార్చేందుకు కృషి చేయాలని ఇది అందరికీ సురక్షితమైన ఆహారాన్ని అందించడమే కాకుండా, మట్టిఆరోగ్యాన్ని మెరుగుపరచడం రాబోయే తరాల కోసం నీటిని సంరక్షించడంలో తోడ్పడుతుందని తెలిపారు. చిన్న గొట్టిగల్లు మండలం నుండి సరస్వతి అనే మహిళా రైతు ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అందులో బీజామృతంతో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం కషాయం వాడకం ప్రకృతి




వ్యవసాయ సూత్రాల ప్రకారం చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో పెరటి తోటల పెంపకం ఆకు కూరలు, కూరగాయలు, దుంప రకాలు, తీగజాతి, ఉల్లి,వెల్లుల్లి, క్యాబేజీ, కాలీఫ్లవర్, పూల మొక్కలు, కరివేపాకు మునగ బొప్పాయి జామ అరటి ఇలా అన్ని రకాల ప్రకృతి వ్యవసాయ క్రింద చేసుకోడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సత్యనారాయణ అనే రైతు తన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, పండించే పంటలు పొందుతున్న ఫలితాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం, రసాయన వాడకం ద్వారా వ్యవసాయం మధ్య గల వ్యత్యాసాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని, ప్రకృతి వ్యవసాయ విధానాల వలన అధిక ప్రయోజనాలు స్పష్టంగా కనపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు, డిపిఎం షణ్ముగం, డ్వామాపిడి శ్రీనివాస్ ప్రసాద్, ఉద్యానఅధికారి, ఎపిఎమ్‌ఐపి అధికారి, వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# క్వారీపై ప్రజాభిప్రాయ సేకరణ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండలంలోని భువనగిరి పాలెం గ్రామ సరిహద్దుల్లో నిర్వహిస్తున్న గ్రావెల్ , రోడ్డు మెటల్ , హౌసింగ్ స్టోన్స్ క్వారీపై శుక్రవారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సేకరణకు కాలుష్య నియంత్రణ మండలి సంబంధించిన జిల్లా మైనింగ్ శాఖ అధికారులు రాజశేఖర్ ,సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్ మ్మ్, తాసిల్దార్ పద్మావతి,హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఓజిలి మండలంలోని భువనగిరి పాలెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 1లో 2హెక్టార్ల భూమిలో క్వారీ అనుమతులకు ప్రజల నుంచి ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో క్వారీతో గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. దీంతో ఎలాంటి వివాదాలు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. కాలుష్య నివారణకు తగుచర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్వారీ నిర్వహణ జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ శాఖ అధికారులు రాజశేఖర్, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు, తహసీల్దార్ పద్మావతి, ఓజిలి ఎస్సై కె స్వప్న, ఆర్ఐ విజయ్ కుమార్, వీఆర్వో కస్తూరయ్య, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# పశు వైద్య విద్యపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

**వసతి గృహాలు మూసివేత?.. కుటుంబ సభ్యలకు సమాచారం**

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం.. ఉద్యోగ కల్పనలోనూ నిర్లక్ష్యం!**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పశు వైద్య విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ప్రజా రోగ్యంపై ప్రభావం చూపే అవకాశం లేక పోలేదని ఆందోళన వ్యక్తం అవుతోంది. నెల రోజులుగా పశు వైద్య విధ్యార్థులు తమ సమస్యలపై ఆందోళనప చేస్తున్నా పట్టించు కోకుండా నిరంకుశంగా వ్యవహరిస్తోంది. శుక్రవారం పశు వైద్య యూనివర్శిటీ ఎదరుగా విద్యార్థులు ఆందోళన చేశారు. ప్రాణాలు ఒడ్డి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వివిద రకాల అంటు వ్యాధులను నిర్మూలించేందుకు పని చేసే పశు వైద్యు విద్యార్థుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాల్సి ఉంది. అయితే విద్యార్థుల ఆందోళన చేస్తుండగా వారి తల్లిదండ్రులకు ఫోన్‌లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం పరిధిలోని నాలుగు కళాశాలల విద్యార్థులు తమ స్టైఫండ్ పెంపును డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె అణిచి వేసేందుకు ప్రభుత్వం అన్ని మార్గాలను చూస్తున్నట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు. రిలే నిరాహార దీక్షలు నిరసనలో భాగంగా విద్యార్థులు టీచింగ్ వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ (టివిసిసి), టౌన్ ఆసుపత్రి పలు చోట్ల పశువైద్య సేవలను బాయ్‌కాట్ చేస్తున్నారు. కేసులు చూడకుండా, క్లినికల్ సేవలను నిలిపివేశారు. తమకు ప్రభుత్వం నుంచి జీవో వచ్చేంత వరకు సమ్మెను విరమింప చేయమని అలాగే అత్యవసర ఎమర్జెన్సీ సేవలకు ఆటంకం కలిగించడం లేదని విద్యార్థులు తెలియజేశారు. ప్రస్తుతం అండర్ గ్రాడ్యుయేట్ (యుజి), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి), పీహెచ్.డీ (పిహెచ్‌డి) వెటర్నరీ విద్యార్థులకు అందిస్తున్న స్టైఫండ్ చాలా తక్కువగా ఉంది. యుజి ఇంటర్న్‌కు రూ. 7వేలు, పిజి విద్యార్థులకు రూ. 9వేలు పిహెచ్‌డి విద్యార్థులకు రూ. 10 వేలు మాత్రమే లభిస్తోంది. 13 ఏళ్లుగా విద్యార్థుల ఇంటర్న్ షిప్ సమయంలో స్టైఫండ్‌లో ఎటువంటి పెంపు జరగలేదు. ఇది వివిధ ఇతర వైద్య కోర్సుల్లో స్టైఫండ్‌తో పోల్చినప్పుడు చాలా తక్కువగా ఉంది. మేము ఇతర మెడికల్ కోర్సుల విద్యార్థులకు అందిస్తున్న స్థాయిలోనే వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. విద్యార్థులు వెటర్నరీ డాక్టర్ల ప్రాధాన్యత, ఇంటర్న్‌షిప్, పిజి, పిహెచ్‌డి విద్యార్థుల స్టైఫండ్ సమస్యను అన్ని వర్గాలు సమర్థిస్తున్నా ఆచరణలో పెట్టడం లేదన్నారు. సమాజానికి వెటర్నరీ డాక్టర్లు అందిస్తున్న సేవలు, వారు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, స్టైఫండ్ పెంపు అవసరాన్ని స్పష్టంగా తెలియజేశారు. సమాజం ఆరోగ్యంగా ఉండడానికి వెటర్నరీ డాక్టర్ల సహాయం ఎంత ముఖ్యమో పేర్కొం టున్నారు. బర్డ్‌ఫ్లూ వైరస్, ఇతర వైరస్‌లు విజృంభిస్తున్న నేపథ్యంలో పశు వైద్యుల ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి విద్యార్థుల మస్యలు పరిష్కారం కోరకు చర్యలు తీసుకోవల్సి ఉంది. పశువైద్య విధ్యార్థులపై చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం వైస్ చాన్సలర్ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెల్సింది. ఇప్పటికే విద్యార్థుల ఆందోళనను అణిచి వేసేందుకు పోలీసులతో హెచ్చరికలు చేసిన పశు వైద్య విశ్వవిద్యాలయం చాన్సలర్ తాజాగా విద్యర్థులను ప్రాంగణం నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు చేస్తు న్నారు. విద్యార్థులు ఆందోళన విరమించక పోవడంతో వసతి గృహాలను మూసి వేస్తామని తల్లి దండ్రులకు ఫోన్‌లు చేయించి బెదిరింపులకు దిగుతున్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని విమర్శలు వస్తున్నాయి. విద్యార్థుల ఆందోళనపై సరైన నివేదిక ఇకనైనా విద్యార్థుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## జామియా మసీదు ప్రెసిడెంట్‌గా (ముత్తు వలి) హమీద్ ఖాన్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గ్రామ ముస్లిం ప్రజలందరూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షునిగా హమీద్ ఖాన్ ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవుడు ఆశీస్సులు మీ చల్లని దీవెనలు నాపై చూపినందుకు నేను మీకు రుణపడి ఉంటాను. అదే విధంగా మసీదుకు మరియు గ్రామప్రజల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగినది. అనంతరం గ్రామ ముస్లిం పెద్దలు యువత అందరూ హమీద్ ఖాన్ సన్మానం చేశారు.



## పరీక్ష సమాగ్రి వితరణ ప్రశంసనీయం

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** డీ.ఎం.పురం హై స్కూల్ 10వ తరగతి విద్యార్థులు 40మందికి పబ్లిక్ పరీక్ష సామాగ్రి విత్తరణగా అందించిన శ్రీకృష్ణ యువత విజయ్ కుమార్ నీ హెచ్.ఎం అభినందించారు. శనివారం యువనాయకుడు విజయ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది 10 విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్య చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ధతని అభినందించారు. ముఖ్య తిథిగా పాల్గొన్న ఎం.ఈ. ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యాసేవ చేయడం గొప్పవిషయమని దుశ్శాలువాతో ధాత విజయ్ నీ సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ టైలర్స్ డే

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ టైలర్స్ దేను పురస్కరించుకొని చౌడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మ వద్ద కుట్టు మిషన్ ఆవిష్కరణ కర్త విలియమ్స్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన జీవిత చరిత్రను అందరికీ తెలియజేశారు ప్రస్తుతం టైలర్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నాయకులు ప్రభాకర్ వెంకటరమణ తుంగ రమేష్ సురాజిన్బి షౌకతాబి సులోచన గాయత్రి మండలంలోని దర్జీలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరిం చాలి అని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్కాస్ విధానాన్ని కొనసా గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సిపల్ మేం అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని చెప్పి ఈరోజు కాంట్రాక్ట్ కి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది దీన్ని కార్మికులు తీవ్రంగా ఖండిస్తూ ధర్నాకి దిగారు. తమ న్యాయమైన సమస్యలని పరిష్కరించాలని లేదంటే సమ్మెకైనా వెనకాడబోమని ప్రజలను కలుపుకొని గట్టిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి చంగయ్య. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెనగడం గురవయ్య. గంధం మణి. జి వేణు. వై కుమార్. వెలిగేంద్ర కార్మికులు పాల్గొన్నారు.




## శ్రీకాళహస్తి టైలర్లకు టైలర్స్ డే శుభాకాంక్షలు : వైసీపీ నేత అంజూరు తారక

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో టైలర్స్ గా జీవనం సాగిస్తున్న గత 40 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న సీనియర్స్ టైలర్స్ ని టైలర్స్ డే సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు. వైసిపి నేత అంజూరు తారక శ్రీనివాసులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వారికి శాలువా పూలమాల స్వామి వారి చిత్రపటంని అందజేశారు. వారి యొక్క భవిష్యత్తు కూడా చాలా సుఖవంతంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ శ్రీకాళహస్తిలో నిరుపేదలకు మధ్యతరగతి కుటుంబంకు మన అందరికీ కూడా దుస్తులు కుట్టడంలో ఇప్పటివరకు కూడా జీవనం సాగిస్తున్న ఈ సీనియర్ టైలర్స్ ను గౌరవించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. మా తండ్రిగారు నా సోదరుడు యొక్క టైలర్స్ వృత్తిలోన జీవించినారు గుర్తు చేసుకుంటూ టైలర్స్ కుటుంబంలో అందరి సాధక బాధలు మొదటినుంచి నాకు తెలుసు వారి దగ్గర నుంచి చూశాను టైలర్స్ లో సాధక బాధలు ఈ విధంగా ఉంటాయని తెలిసినవాన్ని ఈ యొక్క ట్రెండ్ లో పూర్తిగా రెడీమేడ్ దుస్తులు పై యువత టైలర్స్ యొక్క జీవనం సాగించాలంటే ప్రభుత్వం యొక్క సహకారం అందించాలా ప్రభుత్వ ద్వారా వచ్చే యూనిఫామ్ డ్రస్సులు కాంట్రాక్ట్ పోకుండా ఆ ప్రాంతాల్లో ఉండే



టైలర్లకి ఇవ్వడం ద్వారా వాళ్ళ యొక్క జీవనం పెరిగే అవకాశాలు ఉంటుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. శ్రీకాళహస్తి సీనియర్ టైలర్స్ అయినా చాంద్ భాషా, కోటి, పులి బాలసుబ్రమణ్యం, సుబ్రహ్మణ్యం, సుబ్బరాయులు, శ్రీనివాసులు విరి అందరిని కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు వీరందరికీ ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అశోక్, రాజా, నాగభూషణం, సెల్వ, పవిత్ర, భార్గవి, బిందు, మరియు పగడాల రాజు, వల్లం గోపి, ముని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో సైన్స్ డే సంబరాలు

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అలిపిరి మార్గంలోని ప్రాంతీయ



విజ్ఞాన కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో 8వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి మాసం పొడవున పలు రకాల పోటీలను నిర్వహించి సైన్స్ డే సందర్భంగా విజేతలకు బహుమతులను అందించామని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ కోలా శ్రీనివాస నెహ్రూ తెలిపారు. ఈ సైన్స్ డే కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జంపాల వెంకటరమణ, సెట్విన్ సీఈఓ మోహన్ కుమార్,జెసిఐ తిరుపతి అధ్యక్షుడు శేషసాయి, జోనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్, సెక్రటరీ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సహజం : ఎంపిడిఓ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని,వృత్తిలో ఉన్నప్పుడు చేసిన సేవలే చిరకాలం గుర్తుండిపోతాయని పెళ్లకూరు మండల ఎంపిడిఓ ప్రమీలరాణి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న పిల్లెల కామేశ్వరావు తన ఉద్యోగానికి పదవీ విరమణ చేపట్టారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియచేసారు. రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నేరెళ్ళు తన శేష జీవితం గడపాలని వారిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి మించల శంకరయ్య, మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, టీడీపీ



మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యా నిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర, ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, నాయకులు మురళి నాయుడు, పంచాయతీ కార్యాదర్శిలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం - కాంగ్రెస్ పార్టీ నేత తలప దామోదర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు. తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద గల బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తలప దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత సభ అయినటువంటి పార్లమెంట్ నందు అమిత్ షా



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ జై బాపూజీ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేయడం జరిగింది. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ నేడు భారతదేశంలో వెనుకబడిన వర్గాల వారు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నారు అంటే దానికి ఏకైక కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని వారు రచించిన రాజ్యాంగం వల్లే నేడు పేదల కలలు సాకారం అయిందని, అటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తిపై చేసినటువంటి వ్యాఖ్యలు ఖండిస్తూ అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీ వని కాంగ్రెస్ పార్టీపై ప్రజలలో వస్తున్నటువంటి ఆదరణను చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తథ్యమని కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేయడానికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేకేసి చైర్మన్ చిరంజీవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కలిందర్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శబరి, ఓబీసీ సెల్ చైర్మన్ భాస్కర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు జె సురేందర్ రెడ్డి, ఆంటోనీ, రహంతుల్లా, మునిరాజా, నవీన్, బాబు, ఫక్రుద్దీన్, జూమ్లేష, మహమ్మద్ కుమార్, అల్తాఫ్, సలీం, సహమీర్, కరీముల్లా, నరసింహులు, గుణశేఖర్, బాబు, చందు, అజిత్, నాగరాజు, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరిని పెంపొందించాలి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** భావి భారత పౌరులైన విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరిని, దృక్పథాన్ని పెంపొందించాల్సిన బాధ్యత నేటితరం ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ ప్రిన్సిపల్ డా. వి. శేఖర్ పేర్కొన్నారు. కార్వేటినగరంలోని డైట్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనలు ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈయేడు సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రపంచీకరణ సైన్స్‌లో భారతదేశం యువత ముందడుగు వేయాలని ప్రభుత్వ నినాదాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలని కోరారు. ప్రశ్నించే తత్వం ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవచ్చున్నారు. విద్యార్థుల చే సైన్సు నమూనాలను తయారు చేయించడం ద్వారా నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందన్నారు. సైన్స్ అభివృద్ధిలో ప్రపంచంలోని అనేక దేశాలు ముందంజలో ఉందన్నారు. ప్రత్యేకంగా ఛాత్రోపాధ్యాయులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనను విద్యార్థులు తిలకించారు. ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. సైన్స్ దినోత్సవ సందర్భంగా లిసైన్స్ అధ్యాపకులు నిర్మల,సునీత లు మాట్లాడుతూలి ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా సైన్స్ లో వస్తున్న నూతన ఆవిష్కరణల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. నా మతం సైన్స్ జీవితాంతం దాన్ని ఆరాధిస్తా అని సర్ సివి రామన్ మాటలతో సైన్స్ పట్ల సివి రామన్ యొక్క వైఖరిని వివరించారు. అంతరిక్షం నుండి ఆర్టిఫిషియల్ సైన్స్ వరకు విజ్ఞాన శాస్త్రం యొక్క అభివృద్ధిని నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ప్రభాకర్, చంగల్ రాజు, శ్రీనివాసులు రెడ్డి, వెంకటరమణ అనిత, దేవ ప్రసాద్,నాయక్ రఫీ నాన్ టీచింగ్ సిబ్బంది చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



## సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి




**రొంపిచెర్ల మేజర్ న్యూస్ :** సైన్స్ పై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని బొమ్మయ్యగారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి అన్నారు. శుక్రవారం సీఆర్పీ స్థాయిలో సైన్స్ డే పోటీలు నిర్వహించారు. బొమ్మయ్య గారి పల్లి ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, బండ కింద పల్లి ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ సైన్స్ నమూనాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ జయంతినే జాతీయ సైన్స్ డే నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. సైన్స్ నిత్యజీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు సైన్స్ ద్వారా మేధాశక్తి కూడా పెంపొందించుకోవచ్చని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.అఫీజుల్లా, రెడ్డెప్ప నాయుడు, రమేష్, వెంకట నారాయణ, సుధాకర్, కళ్యాణి, స్వర్ణలత, ప్రకాష్, రంగారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8న మహిళా దినోత్సవం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** మార్చి 8న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పలమనేరులోని కళామందిరంలో నిర్వహిస్తున్నట్లు సంస్థల నిర్వాహకులు పి. తులసీనాథం నాయుడు, ధనం జయ తెలిపారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న 25 మంది మహిళలకు ఉత్తమ మహిళ పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. సమాజాభివృద్ధి మహిళల అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని గుండుబావి వద్ద ఉన్న శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం డా. రెడ్డీస్ ఫౌండేషన్ వారి సమన్వయంతో ఐ,టి ఎస్, బ్యాంకింగ్,హెల్త్ కేర్ కంపెనీస్ తో మెగా జాబ్ మేలా నిర్వహించబడింది. ఈ జాబ్ మేలాకు సుమరు శ్రీ విద్య కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పలమనేరు పరిసర ప్రాంతాలలోని యువతి,యువకులు 200 మంది హాజరయ్యారు. వారిలో 78 మందిని వివిధ కంపెనీలకు ఎంపికయ్యారని శ్రీ విద్యా కళాశాల యాజమాన్యం ఐ. మనోహర్, వైస్ ప్రిన్సిపల్ ఎం.వెంకటరమణ, తెలియజేశారు.

## పాత నేరానికి ఐదుగురు అరెస్టు



**నగరి మేజర్‌న్యూస్ :** డిసెంబర్‌లో జరిగిన ఒక నేరానికి దేసూరు అగరం గ్రామానికి సంబంధించి ఐదు మంది ముద్దాయిలను ఏ1రంగనాధన్, ఏ 2 నరసింహులు, ఏ 3 అంకయ్య, ఏ 4 సాయి బాబా, ఏ 5 శేషాద్రి లను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగింది. మెజిస్ట్రేట్ వారికి 15 రోజుల రిమాండ్ విధించి చిత్తూరు జైలుకు పంపడం జరిగింది.

## జాతీయ సైన్స్ దినోత్సవంలో త్రిషకు మొదటి బహుమతి



**యాదమరి, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో అపోలో యూనివర్సిటీ ,చిత్తూరు వారు శుక్రవారం నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా జీవశాస్త్ర విభాగంలో డి.కే.చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న త్రిష కు ప్రథమ బహుమతి సాధించి 5000 రూపాయలు నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి అందుకున్న విద్యార్థినిని మరియు బహుమతి సాధించడానికి కృషి చేసిన గైడ్ టీచర్ శ్రీ రంగ లక్ష్మి ,ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు ను డీకే చెరువు గ్రామస్తులు అభినందించారు.

## సోక్రటీస్ హై స్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సర్ సివి రామన్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు తిరుపతి జిల్లా ప్రైవేట్ స్కూలు అధ్యక్షులు శ్రీధర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సోక్రటీస్ పాఠశాల కరస్పాండెంట్ గుణశేఖర్, చైర్మన్ అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజన్, విజ్ఞం లేని ఇంద్రజాల బడ్జెట్ ఇది

**తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ధ్వజం**



**తిరుపతి ,రెవిన్యూ, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యంగా మారి విజన్, విజ్ఞం లేని ఇంద్రజాలంగా ఉందని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. బడ్జెట్ అంతా అంకెల గారడిఅభూత కల్పనలు తప్పా మరొకటి లేదన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించారని రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురు చూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాలన్నారు. అయితే కూటమి ప్రభుత్వం కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం దారుణమన్నారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లయితే రూ. 9,407 కోట్లు మాత్రమే కేటాయించడం వెనుక కూటమి ప్రభుత్వ కుట్ర అర్థమవుతోందని తెలిపారు. దీపం 2.0 పథకానికి ఏడాదికి రూ.4500 కోట్లు అవసరమైతే రూ.2601 కోట్లు ఇవ్వడం వెనుక కోటిన్నర మంది లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా ? అని ప్రశ్నిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదని, రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారా అని నిలదీశారు. ఇది కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేయడమేనని విమర్శించారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేయడం, నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేయడం కాదా అన్నారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం తీరు ప్రజలను దగా చేసేలా ఉందని ఆయన మండిపడ్డారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఐడియా ఫోరం




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నేషనల్ సైన్స్ డే థీమ్ 2025 విక్షిత్ భారత్ కోసం సైన్స్ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌షిప్ ద్వార భారతీయ యువతకు సాధికారత కల్పించడం. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.విద్యావతి విక్షిత్ భారత్‌లో యువత కీలక పాత్రను నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 28వ తేదీన తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని హోమ్ సైన్స్ విభాగంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-22 ప్రోగ్రాం అధికారిణి డా.ఆర్.భారతి ఆధ్వర్యంలో ఐడియా ఫోరం నిర్వహించారు. బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (%×ఖావీ%)కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్.ఎస్.చెన్న కేశవ రెడ్డి డాక్టర్.బి.వేణుగోపాల్ విక్షిత్ భారత్ వైపు ఫుడ్ ప్రాసెసింగ్ ఆవిష్కరణలు ఆహార పరిశ్రమ స్థాపన కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ తయారీపై తమ మేధోపరమైన చర్చలు చేశారు. వాలంటీర్లు బ్రెయిన్‌స్టామింగ్ సెషన్, డిబేట్, ఆన్‌లైన్ ఐడియా ఫోరమ్, అందించిన సంబంధిత థీమ్ టాపిక్‌లపై ముగింపు ఫీడ్‌బ్యాక్ సెషన్‌తో ఓపెన్ డిస్కషన్‌లో చురుకుగా పాల్గొన్నారు. స్టార్టప్‌ల ద్వారా గ్లోబల్ లీడర్‌షిప్‌ను శక్తివంతం చేయడంపై హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.బిందు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రొ.ఎం.అరుణ అధ్యక్షతన జరిగిన సెషన్‌లో సుస్థిర ఆహార భద్రతను సాధించడంలో భాగంగా విద్యార్థులను ఫుడ్ ఎంట్రప్రెన్యూర్‌గా రాణించడానికి మెళుకువలు అందించారు. హోమ్ సైన్స్ సిబ్బంది కూడా పాల్గొని వివిధ సెషన్లను సమర్థవంతంగా నిర్వహించారు.

## బడ్జెట్లో ఉద్యోగస్తులకు మొండి చేయి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగస్తులకు మొండి చేయి చూపారని పలమనేరు నియోజకవర్గం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎన్. సోమచంద్రారెడ్డి ఆరోపించారు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బకాయిలు చెల్లింపు మాట ఏమో గాని పి.ఆర్. సి. ఐ. ఆర్. డి.ఏ విడుదల వాటికి కూడా ఎటువంటి కేటాయింపులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే ఐ.ఆర్ తో నిమిత్తం లేకుండా జూలై 2024 నుండి పి.ఆర్.సి ఇస్తామని ప్రకటించారు. ఈ బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేదు. ఇప్పటికైనా మలి విడత కేటాయింపుల్లో నైనా ఈ అంశాలన్నిటిపై కేటాయింపులు చేసి ఉద్యోగుల ఆశలు నెరవేర్చాలన్నారు. అదేవిధంగా విద్యా రంగానికి కేటాయింపులు పెంచాలన్నారు.



## రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం మేజర్ న్యూస్ :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ లో సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగింది అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగింది అని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతుల, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా, ప్రాంతీయ అసమానతలు అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్ రూపొందించారాన్నారు.గత ప్రభుత్వపు దుర్మార్గపు పన్నులు తొలగిస్తూ ప్రజలపై ఎటువంటి కొత్త పన్నుల భారం మోపకుండా రాష్ట్రానికి రెవెన్యూ సమకూరేలా బడ్జెట్ ను రూపొందించారు. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి బడ్జెట్ లో మూలధన వ్యయానికి అధిక నిధులు కేటాయించడం జరిగింది.2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసింది. జూన్ 12, 2024 నాటికి ఉన్న రూ.22,500 కోట్ల పాత బకాయిలను, గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలను కూటమి ప్రభుత్వం పున: ప్రారంభించింది అన్నారు.ఎన్టీఆర్ భరోసా, దీపం-2.0 పథకాలకు రూ.31,613 కోట్లు విడుదల చేసి ప్రజలకు అండగా నిలబడింది.మేనిఫెస్టో అమలుకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.4,000, దివ్యాంగులకు రూ.15 వేలు, అన్న క్యాంటీన్లు 204 ఏర్పాటు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్ లకు గౌరవ వేతనం పెంపు, 16,437 పోస్టులతో డీయస్సీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం అన్నారు.రైతులకు పెట్టుబడి సాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్ లో రూ.6,300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు వెన్నుదన్నుగా నిలబడుతుందన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులందరని పర్మినెంట్ చేయాలి

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంటాక్ట్. ఔట్సోర్సింగ్ ఎన్.యం.ఆర్ కార్మికులందరినీ, దశల వారీగా పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కోరుతూ శుక్రవారం గూడూరులో ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.నాయకులు మాట్లాడుతూ ప్రైవేటీపరం రద్దుచేసి, ఆప్కాస్ అమలు చేయాలని, లేని పక్షంలో కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న పనిని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎ.ఓ.కె. శిరీష గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీనాథ్, గౌరవా ధ్యక్షులు జోగి.శివకుమార్,నాయకులు బి. వి.రమణయ్య, అడపాల ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.వెంకటరమణ, పట్టణ కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, రాజేష్,గిరి,సంపూర్ణమ్మ, నారాయణమ్మ,పద్మమ్మ పెంచలమ్మ పాల్గొన్నారు.




## ఘనంగా రామ,లక్ష్మణుల జన్మదిన వేడుకలు

**తడ మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ సిఐటియు మండల కార్యదర్శి రామ లక్ష్మణుల పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని మాంబట్టు ఆటో స్టాండ్, వినాయకుడి గుడి వద్ద ఉన్న ఆటో స్టాండ్ వద్ద అభిమానులు భారీ కేకును కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మధ్యాహ్నం పేద ప్రజలకు, ఆటో కార్మికులకు రామలక్ష్మణులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తడ సూళ్లూరుపేట ఆటో స్టాండ్ కార్మికులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## అన్ని రంగాలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

### టీడీపీ  రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర శాసనసభలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన బడ్జెట్ అన్ని రంగాలకు అనుగుణంగా ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర లోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలను ఆకట్టుకుందన్నారు. ఈ బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికి , ప్రజల సంక్షేమానికి , ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగిదన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైన పరిస్థితులను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాది వేసేలా , ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా , ఎన్నికల హామీలు , సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఊత మిచ్చేలా ప్రాధాన్యతా రంగాలకు ఎక్కువ కేటాయింపులు చేశారని అందులో పాఠశాల విద్యకు రూ .31 ,805 కోట్లు, ?ఉన్నత విద్యాశాఖకు రూ. 2506 కోట్లు ,లి ?వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమానికి 19,264 కోట్లు ,పంచాయతీరాజ్ శాఖకు రూ 18,847 కోట్లు ,పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖకు రూ 13,862 కోట్లు, జలవనరుల శాఖకు రూ .18 ,019 కోట్లు ,వ్యవసాయం అనుబంధ రంగాలకు రూ . 13,487 కోట్లు ?ఆర్ అండ్ బి కి రూ . 8,785 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం మంచి ప్రాధాన్యత ఇవ్వడం లో భాగంగా బీసీ సంక్షేమానికి రూ .47,456 కోట్లు ,ఎస్సీల సంక్షేమంకు రూ 20, 280 కోట్లు ,?ఎస్టీల సంక్షేమానికి రూ 8, 159 కోట్లు ,మైనార్టీల సంక్షేమానికి రూ .5,434 కోట్లు , ?ఈ డబ్ల్యూ ఎస్ సంక్షేమం కోసం రూ .10, 600 కోట్లు కేటాయించి రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన వర్గాల సంక్షేమం , అభివృద్ధికి బాటలు వేశారన్నారు.ఎన్నికల హామీలు , సూపర్ సిక్స్ పథకాల అమలకు వీలుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కోసం రూ.27, 518 కోట్లు ,రైతులకు అన్నదాత సుఖీభవ కోసం రూ . 6,300 కోట్లు ,తల్లికి వందనం కోసం రూ 9,407 కోట్లు,దీపం 2.0 పథకానికి రూ 2, 600 కోట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ .3,486 కోట్లు కేటాయించి సూపర్ సిక్స్ పథకాల అమలుకు బడ్జెట్లో నిధులు కేటాయించడం ద్వారా ఆ పథకాల అమలుపై కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి , ప్రజల సంక్షేమానికి , ఎన్నికల హామీల అమలకు సమ ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్లో తగు కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు.



### డా. ఎన్.టి.ఆర్ వైద్యసేవా పథకానికి అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో

## వైద్య సేవలు ఆటంకం లేకుండా కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** పేద ప్రజానీకానికి, ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు డా. ఎన్టీఆర్ వైద్య సేవలు ఆటంకం లేకుండా తప్పక అందించాలని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాల వైద్య సమన్వయ కర్తలతో (%విజుణజూూ%) జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన డా. ఎన్.టి.ఆర్ వైద్యసేవా పథకానికి అనుబంధంగా ఉన్న దవాఖానల మెడికల్ కోఆర్డినేటర్లతో జిల్లా డిసిప్లినరీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డా. ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజానీకానికి, ఎంప్లాయీస్ హెల్త్ స్కీం కింద కవర్ అయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు డా. ఎన్టీఆర్ వైద్య సేవలు ఆటంకం లేకుండా తప్పక అందించాలని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఆ దిశలో సహకరించాలని కోరారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవలలో ఏదైనా ఇబ్బందులు పెట్టినా, తప్పుడు నివేదికలు సమర్పించినా తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని అనుబంధ ఆస్పత్రులు నాణ్యమైన వైద్యం అందించాలని డా. ఎన్.టి.ఆర్ వైద్యసేవ కింద లభించే చికిత్సలను పూర్తిగా నగదు రహితంగా అందించాలని సూచించారు. ఆరోగ్య మిత్రాలు రోగుల సక్రమమైన మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఆస్పత్రుల నిర్వహణ విభాగం రోగి లేదా వారి సహాయకుల సక్రమమైన మొబైల్ నంబర్‌ను తనిఖీ చేసి నవీకరించాలని సూచించారు. కొన్ని ఆసుపత్రుల్లో ఉద్యోగుల



ఆరోగ్య పథకం కింద చికిత్సలను ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు తిరస్కరిస్తుండగా, మరికొన్ని రీయింబర్స్ మెంట్‌ను ప్రోత్సహిస్తున్నాయి. ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా చూడాలని పేర్కొన్నారు. కొన్ని దవాఖానాలు రోగుల పేరు ఆధార్ లేదా ఆరోగ్యశ్రీ కార్డుతో చిన్న వర్ణదోషాలుఉన్నా డా. ఎన్.టి.ఆర్ వైద్యసేవా కింద చికిత్సను నిరాకరిస్తున్నాయనీ, అంతే కాకుండా బదులుగా రోగులను చెల్లింపు-ఆధారిత చికిత్స వైపు మళ్లిస్తున్నారని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సమన్వయ కర్త డా. ఎన్టీఆర్ వైద్య సేవ రాజశేఖర్, మేనేజర్ శివ కుమార్, అడిషనల్ సిఎస్ఆర్ఎంఓ రుయా ఆసుపత్రి హరికృష్ణ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ టీం లీడర్లు, శ్రీ రమాదేవి హాస్పిటల్, అమరా హాస్పిటల్ , వెంకట వెంకటరమణ ఆర్ట్ అండ్ మెటర్నిటీ హాస్పిటల్ , స్నేహ హాస్పిటల్ డాక్టర్ , శ్రీసాయి సుధా హాస్పిటల్ మొదలగు ప్రవేట్ హాస్పిటల్ యాజమాన్యం గవర్నమెంట్ హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## నగర పరిధిలోని పార్కుల పరికరాలకు మరమ్మత్తులు చేయించండి: కమిషనర్




**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక పరిధిలోని పార్కుల్లోని మరమ్మత్తులకు గురైన పరికరాలను సరి చేయాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోని ఏర్పాటు చేస్తున్న మల్టి స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణ పనులను, జగజ్జీవన్ రామ్ పార్కు ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. జగజ్జీవన్ రామ్ పార్కు లో వాకర్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామన్నారు. పాడైన ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మత్తులు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ఉత్తమ ర్యాంకు సాధించేందుకు సహకరించాలని అన్నారు. మల్టి లెవెల్ స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్ ను నిర్మాణ పనులు ఆలస్యం కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అధికారులు పర్యవేక్షించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్నమయ్య కూడలి వద్ద మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈఈ రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, మధు, మహేష్, రమణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఏఈకాం ప్రతినిధి బాలాజి, తదితరులు ఉన్నారు.




## పల్లె ప్రాంతాల ప్రగతి.., భవిష్యత్తుకు పునాది వేసే 2025 ఏ.పి. బడ్జెట్ : ఎంపీ

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** పల్లె ప్రాంతాల ప్రగతి, మూల ధన వ్యయం పెంపుతో భవిష్యత్తుకు పునాది వేసేలా 2025 ఏం.పి బడ్జెట్ ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి భరోసా కల్పించేలా ఉందన్నారు.అమరావతి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025 ఏపీ బడ్జెట్ పై చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న ప్రోత్సాహం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో నవ్యాంధ్ర అభివృద్ధి వైపు అడుగులేస్తోందన్నారు.



తాజాగా శుక్రవారం ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్టే దీనికి నిదర్శనం అన్నారు.వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణకు అద్భుత అవకాశముందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.., సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా కేటాయింపులు జరపడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.. పంచాయతీరాజ్ శాఖకు భారీ కేటాయింపులతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని.., అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. మూలధన వ్యయం భారీగా పెంచడం వల్ల పెట్టుబడుల ఆకర్షణకు అవకాశాలున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.